ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 07, ఏప్రిల్ 2024

## పార్టీ ఫిరాయింపులు మీద తప్ప గ్యారంటీల మీద దృష్టి లేదు..

### సీఎంపై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 6:** సీఎం రేవంత్ రెడ్డి కి పార్టీ ఫిరాయింపుల మీద దృష్టి ఉంది తప్ప ఇచ్చిన గ్యారంటీ ల అమలు మీద లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సంచనల వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్టీ సంస్థాపన దినోత్సవం సందర్భంగా.. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి, బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని చెప్పాము.. చేసామన్నారు. అయోధ్య లో భవ్యమైన రామ మందిరం నిర్మాణం చేయాలని అద్వానీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తీర్మానం చేశామన్నారు. ట్రిబుల్ తలాక్ రద్దు చేసామన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ కోసం మోడీ సర్కార్ పని చేస్తుందన్నారు. దేశం విశ్వ గురువు కావాలన్నారు. ప్రధాని విశ్వ నేతగా మార్గనిర్దేశనం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటి నినాదం ఈసారి 400 సీట్లు%ా% మరో సారి ప్రధాని మోదీ కావాలన్నారు.



## ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర: సోనియాగాంధీ...



## ముస్లిం లీగ్ ఐడియాలజీ తరహాలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో: ప్రధాని మోదీ ...



# కాంగ్రెస్ 'జనజాతర' సభలో మేనిఫెస్టో రిలీజ్...

## హామీల వర్షం కురిపించిన రాహుల్




**ఇయ్యాల్టి న్యూస్, తుక్కుగూడ , ఏప్రిల్ 6:** తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభకు రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ అగ్రనేతలు మున్షీ, కేసీ వేణుగోపాల్ ఉన్నారు. ఐదు గ్యారెంటీల పత్రం పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ మంత్రులు కూడా వేదికపై కూర్చున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మంచి జోష్ మీద కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లోనూ తెలంగాణలో రెండంకెల స్థానాలను కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారానికి తుక్కుగూడ నుంచి సమరశంఖాన్ని పూరించింది. అందరి సమక్షంలో తుక్కుగూడ జనజాతర సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఆవిష్కరించారు రాహుల్ గాంధీ. తెలంగాణకు సంబంధించి మేనిఫెస్టోలో 23 అంశాలు పొందుపరిచారు. కొన్ని నెలల క్రితం తెలంగాణకు చేసిన వాగ్ధానం ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. తెలంగాణలో హామీలు నెరవేర్చినట్లు దేశంలోనూ మాట నిలబెట్టుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు రూ.లక్ష జీతంతో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఐదు న్యాయసూత్రాలు భారతీయుల ఆత్మగా అభివర్ణించారు. తాము అధికారంలోకి వస్తే దేశంలోని యువతకు శిక్షణా కార్యక్రమాలు పెట్టబోతున్నామని వెల్లడించారు. ఏం చేయగలమో అదే మేనిఫెస్టోలో పెట్టామని వివరించారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు నిరుపేదలయ్యారని విమర్శించారు. తెలంగాణలో ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలిచ్చామని.. మరో 50 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామన్నారు. పేదల ప్రతి ఇంటికి రూ.500కు గ్యాస్ సిలిండర్ వచ్చేలా చేశామన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటే తమ మేనిఫెస్టో అని చెప్పారు. నారీ న్యాయ్‌తో దేశ ముఖ చిత్రం మారబోతోందని తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలోకి రూ.లక్ష నగదు జమ చేస్తామని హామీ ఇచ్చారు. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామన్నారు.దేశంలో నిత్యం 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. తాము అధికారంలోకి రాగానే రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని హామీల వర్షం కురిపించారు. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం రైతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పారు. దేశంలో 50 శాతం మంది వెనుకబడిన వర్గాలే ఉన్నాయన్నారు. బడుగుల జానాభా 50 శాతం ఉంటే ఆదాయం 5 శాతమే ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు కల్పిస్తామని చెప్పారు. గతంలో ఉన్న సీఎం ప్రభుత్వాన్ని ఎలా నడిపించారో మీ అందరికీ తెలుసన్నారు. వేల మంది ఫోన్లను కేసీఆర్ ట్యాప్ చేయించారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తన పని మొదలు పెట్టిందన్నారు. అందుకే నిజం మీ ముందుందని రాహుల్ తెలిపారు.

## బిడ్డా కేసీఆర్... నేను జానారెడ్డిని కాదు, రేవంత్ రెడ్డిని.. జైల్లో చిప్పకూడు తినిపిస్తా: సీఎం రేవంత్ వార్నింగ్ ..



**ఇయ్యాల్టి న్యూస్, తుక్కుగూడ , ఏప్రిల్ 6:** బిడ్డా కేసీఆర్, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు... రేవంత్ రెడ్డిని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తుక్కుగూడ 'జన జాతర' సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఏదో కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్‌కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టామని... కానీ ఇక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమన్నారు. కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం కట్టిస్తానని వ్యాఖ్యానించారు. వెంట్రుక కూడా పీకలేదు అంటావా... ఇవేం మాటలు.. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే మీ ఒంటమీద నూలుపోగు ఉండదని హెచ్చరించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్ అన్నారు. ఆ మధ్య కొన్ని కుక్కలు మొరిగాయి... ఇప్పుడు ఓ నక్క బయలుదేరిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తాను ఓ సవాల్ విసురుతున్నానని... డబుల్ బెడ్రూంలు కట్టించిన చోట వాళ్లు ఓట్లు అడగాలని, ఇందిరమ్మ ఇళ్ళు ఉన్నచోట మేం అడుగుతామన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ప్రజలను పీడించారని ఆరోపించారు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఈ పదేళ్ల కాలంలోనే వందేళ్ల విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. భాష గురించి మాట్లాడే కేసీఆర్ భాషనే సరిగా లేదన్నారు.




బాగ్ అంబర్ పేటలో చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


## బాగ్ అంబర్ పేటలో చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానే దోహదపడుతాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం ధర్మ శాస్త సేవ సంఘం ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేటలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని లోకల్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డి తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మశాస్త సేవా సంఘం ప్రతినిధి ఎం. చంద్ర మౌళి గౌడ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఏప్రిల్ 6:**

## అంబర్ పేటలో బీజేపీ టిఫిన్ బాక్సుల బైఠక్ లు...

### జెండాలు ఎగుర వేసి బ్రేక్ ఫాస్ట్ చేసిన నాయకులు



బాగ్ అంబర్ పేటలోని బీజేపీ నేత ఏడెల్లి అజయ్ కుమార్ ఇంటిపై పార్టీ జెండా ఎగుర వేస్తున్న నాయకులు

భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం బీజేపీ టిఫిన్ బాక్సుల బైఠక్ లు...జెండాలు ఎగుర వేసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఇందులో భాగంగా బాగ్ అంబర్ పేట పోలింగ్ బూత్ సెంటర్ 40, 41,42 సంబంధించి సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ జాయింట్ కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ ఇంటి పైన 41వ పోలింగ్ బూత్ అధ్యక్షులు ఏడెల్లి బాలు పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఇంటి నుంచి తెచ్చుకున్న బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈఎస్.ధనుంజయ, భాస్కర్, రామ్, సుధాకర్, మహేష్ కుమార్, బాలాజీ, నర్సింగ్, పాండు రంగయ్య, సుజాత, శివకుమార్, నరేందర్ తదితరులు ఉన్నారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఏప్రిల్ 6:**

## లిక్కర్ స్కాం కేసులో మరో ట్విస్ట్....కవితకు కొత్త టెన్షన్..!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఏప్రిల్ 6:** లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే పలు సంచలనాలు నమోదయ్యాయి. ఈ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలులో ఉన్నారు. వారిని ఈ కేసు విషయమై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారిస్తోంది. ఈ నేపథ్యంలో లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. వివరాల ప్రకారం.. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతిచ్చిన ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. కవిత పిటిషన్‌పై ఎప్పుడు విచారణ జరుపుతామో ఈరోజు చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఇక, ఈ అంశంలో తన రిప్లై ఇచ్చేందుకు సమయంలో ఇవ్వాలని కోర్టును సీబీఐ కోరింది. దీంతో, సీబీఐ విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో తదుపరి విచారణను ఏప్రిల్ పదో తేదీకి వాయిదా వేసింది. అనంతరం, అప్పటి వరకు స్టేటస్ కో మెయింటైన్ చేయాలని కవిత తరఫు న్యాయవాది కోరారు. వాదనలు విన్న తర్వాతే ఎలాంటి ఆదేశాలైనా జారీ చేస్తామని కోర్టు స్పష్టం చేసింది.

## రాష్ట్రంలో సంక్షోభం సృష్టించిందే బీఆర్ఎస్సే

### తెలంగాణ మంత్రులు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 6:** తెలంగాణకు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోతులో పాతిపెట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా విమర్శించారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందుకెళ్తామని అన్నారు.

## తుక్కుగూడలో కాంగ్రెస్ జన జాతర సభ..

### అంబర్ పేట నుంచి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కాంగ్రెస్ నాయకుడు రామ్ మోహన్ ఆధ్వర్యంలో జనజాతర సభకు తరలి వెళ్తున్న ఆ పార్టీ నాయకులు .

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో శనివారం జాతర పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు గోల్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రామ్ మోహన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు తరలివెళ్లారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఏప్రిల్ 6:**

## బీటీ రణదీవే ఆశయాలు వికొనసాగిస్తాం

### సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు జి.రాములు



బతుకమ్మ కుంటలో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జి.రాములు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఏప్రిల్ 6:** బీటీ రణదీవే ఆశయాలు కొనసాగిద్దామని, కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి కార్మిక హక్కులను కాపాడుకుందామని సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు జి.రాములు పిలుపు నిచ్చారు. శనివారం బీటీ రణదేవే 34వ వర్ధంతి కార్యక్రమాన్ని బాగ్ అంబర్ పేట బతుకమ్మ కుంట లేబర్ అడ్డా పై నిర్వహించారు.ఈ సందర్భంగా జి.రాములు గారు మాట్లాడుతూ... సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే జీవితం కార్మిక సమస్యలపై నిరంతర పోరాటం తో ముడిపడి ఉందని కొనియాడారు. న్నారు.ఈ కార్యక్రమంలో బి.సుబ్బారావు, తిరుపతయ్య ,ఈ ర్య, యాకయ్య,రమ, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.



బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అంబర్ పేట డివిజన్ బూత్ నంబరు 125,136 పరిధిలో శనివారం బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బైటెక్ నిర్వహించి తాజా రాజకీయాలపై చర్చించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భిక్షపతి, యశ్వంత్, కిశోర్, అజయ్, రవి, నందు, లతీష్ తదితరులు ఉన్నారు.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఏప్రిల్ 6:**

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## కేసీఆర్ ఎర్రటి ఎండల్లో.. రేవంత్‌రెడ్డి ఏమో ఐపీఎల్ మ్యాచుల్లో..! : కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 6:** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం నాడు రైతు దీక్షకు బీఆర్ఎస్ పిలుపుచ్చింది. ఈ దీక్షలో కేటీఆర్ పాల్గొని మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం దున్న పోతుతో సమానమని ఎద్దేవా చేశారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వమని అడిగితే ఎలక్షన్ కోడ్ ఉందని అంటున్నారన్నారు. చిత్త శుద్ధి ఉంటే ఎలక్షన్ కమిషన్‌కు లెటర్ రాయాలని.. తాము కూడా ఉత్తరం ఇస్తామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంలో రెండు పిల్లర్లు రిపేరు చేస్తే తెలంగాణలో కరువు రానే రాదన్నారు. ప్రజలపై ప్రేముంటే ఎన్నికల్లో ఇచ్చినా హామీలను రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లో తిరిగితే.. రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రి, ప్రధానమంత్రి తాపీ మేస్త్రి అని సెటైర్లు గుప్పించారు.



## మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికే రైతు దీక్షలు: హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, ఏప్రిల్ 6:** సంగారెడ్డిలో బీఆర్ఎస్ రైతు దీక్షలో పాల్గొన్న గులాబీ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కరెంటు లేదు, నీళ్లు లేవు కేవలం కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 25 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన అన్నదాతల కుటుంబాలకు రూ. 20 లక్షలు ఇవ్వాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని హరీశ్‌రావు



చెప్పారు.

## సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు.. జగన్ సెటైర్లు

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఏప్రిల్ 6:** సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని ఏపీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. మోసం, అబద్ధాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో చేపట్టిన సీఎం జగన్ బస్సు యాత్ర తొమ్మిదో రోజు శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా కావలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ ప్రసంగించారు. కావలిలో జన ప్రభంజనం కనిపిస్తోందని చెప్పారు. మోసగాళ్ల కూటమికి వ్యతిరేకంగా ఈ జిల్లా సిద్ధమంటోందని అన్నారు. విపక్షాల కుట్రలు, కుతంత్రాలు చేధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు మోసం చేసే చంద్రబాబు, ప్రజలకు మధ్య యుద్ధమని జగన్ అన్నారు. ఈ యుద్ధంలో తాను ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. మోసగాళ్లంతా చంద్రబాబు పక్షమేనని పేర్కొన్నారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. మోసం, అబద్ధాలు,



వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని విమర్శించారు. విశ్వసనీయత, ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు చంద్రబాబు చేసిన ఒక్క మంచి పనిచెప్పాలని జగన్ సవాలు విసిరారు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తొస్తుందా అని నాలుగు నెలలుగా ప్రశ్నిస్తున్నానని జగన్ తెలిపారు. వీటికి చంద్రబాబు సమాధానం చెప్పడం లేదని చెప్పారు. చంద్రబాబు మూడుసార్లు రంగు రంగుల మేనిఫెస్టో చూపించారని విమర్శించారు. ఒక్కసారైనా హామీలు అమలు చేశానని చెప్పారా అని ప్రశ్నించారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నిక.. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేష్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 6:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కంటోన్మెంట్ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలతో పాటే కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నిక జరగనుంది. ఇక ఈ ఉప ఎన్నిక కోసం అధికార కాంగ్రెస్ పార్టీ శనివారం తన అభ్యర్థిని ప్రకటించింది. కంటోన్మెంట్ అభ్యర్థిగా శ్రీగణేష్ పేరును ఖరారు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ శ్రీగణేష్ పేరును ఖరారు చేశారు. కాగా, శ్రీగణేష్ ఇటీవలే బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ తరఫున పోటీ చేసి రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. గులాబీ



పార్టీ నుంచి పోటీ చేసిన లాస్య నందిత గెలిచారు. కానీ, ఆమె ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయింది.

## అన్నను సైడ్ చేసి.. వదినతో మరిది కాపురం

### ఇద్దరు పిల్లలు పుట్టాక ఊహించని ట్విస్ట్..


**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, ఏప్రిల్ 6:** భర్తలో లోపం ఉండి పిల్లలు పుట్టకపోవడంతో.. మరిదితో కాపురం చేయించారు అత్తామామలు. దీంతో వారిద్దరికీ ఇద్దరు పిల్లలు పుట్టారు. ఆ తర్వాత కొన్నేళ్లకు ఆమెకు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు కుటుంబ సభ్యులు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో జరిగిన ఈ ఘటన తాలూకా వివరాలు ఇలా ఉన్నాయి. నల్లబెల్లి మండలంలోని బజ్జుతండా శివారు చిన్నతండాకు చెందిన యువకుడికి ఎల్లాయగూడానికి చెందిన యువతితో 2017లో పెద్దలు వివాహం చేశారు. అయితే.. నెలలు గడిచిపోతున్నా పిల్లలు కలగకపోవడంతో.. దంపతలు ఆస్పత్రికి వెళ్లారు. ఇద్దరికీ టెస్టులు చేసిన డాక్టర్లు.. భర్తలో లోపం ఉందని.. అతనికి పిల్లలు కలగరని క్లారిటీ ఇచ్చారు. దీంతో.. పిల్లలు లేకుండా దాంపత్య జీవితం తనకు అక్కర్లేదని.. పుట్టింటికి వెళ్లింది ఆమె. తమ కొడుకు.. గురించి కోడలు బయటకు అందరికీ చెబుతుంది అని భావించారో, ఏమో.. అత్తామామ మరిది కలిసి.. వాళ్ల ఇంటికి వెళ్లి పిల్లలు పుట్టేందుకు ఆస్పత్రిలో చూపిస్తామని చెప్పి మళ్లీ మెట్టినింటికి తీసుకొచ్చారు. ఇక్కడే అసలు ట్విస్ట్.. భర్తతో ఎలాగూ పిల్లలు పుట్టరు కాబట్టి.. మరిదితో కాపురం చేయాలన్నారు.



మన కుటుంబం పరువు బజారు పాలు కాకుండా చూడాలని వేడుకున్నారు. ఉన్న ఆస్తిపాస్తులు కూడా మనకే చెందుతాయని.. రకరకాల మాయమాటలు చెప్పి ఆమెను మరిదితో కాపురానికి ఒప్పించారు. ఇక వాళ్లు చెప్పినట్లుగా.. తతంగం అంతా జరిగింది. వదిన మరుదుల కాపురానికి ఫలితంగా.. ఇద్దరు బిడ్డలు జన్మించారు. అయితే.. ఇన్నాళ్లుగా ఇంట్లో చప్పుడు కాకుండా ఈ వ్యవహారం నడిచింది. అయితే ఇంట్లో కొద్ది రోజులుగా అభిప్రాయ బేధాలు తలెత్తుతున్నాయి. ఈ గొడవల్లో భాగంగా.. పుట్టింటికి వెళ్లిపోవాలని ఆమెను టార్చర్ పెట్టారు. మధ్యలో ఒకసారి తనపై దాడి చేశారు. దీంతో..తట్టుకోలేక పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ సమయంలోనే.. వేరే అమ్మాయితో మరిదికి పెళ్లి చేయాలని ప్లాన్ చేశారు. ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మహిళ.. అత్తారింటికి వచ్చి నిలదీసింది. దీంతో అత్తింటివారు ఆమెను తిట్టి పంపించడంతో.. నల్లబెల్లి పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా.. అత్తింటివారిని విచారిస్తే అలాంటిదేం లేదంటున్నట్లు పోలీసులు చెప్పారు. కేసు విచారణలో భాగంగా అవసరమైతే పిల్లలకు డీఎన్ఏ టెస్టులు నిర్వహించేందుకు అనుమతులు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## రేపే సంపూర్ణ సూర్యగ్రహణం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** రేపు సోమవారం సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించనుంది. మెక్సికో, అమెరికా, కెనడా మీదుగా నార్త్ అమెరికాను దాటుతూ గ్రహణం సంపూర్ణంగా కనిపించనుంది. కొన్ని కరీబియన్ దేశాలు, మెక్సికో, స్పెయిన్, వెనెజువెలా, కొలంబియా, యూకే, ఐర్లాండ్, పోర్చుగల్, ఐస్ ల్యాండ్ దేశాల్లో పాక్షికంగా గ్రహణం దర్శనమివ్వనుంది. నాసా లెక్కల ప్రకారం మెక్సికోలో ముందుగా గ్రహణం 11:07 గంటలకు (పీడీటీ కాలమానం)కి కనిపిస్తుంది. ఆ తర్వాత మైన్ వద్ద సుమారు 01:30 గంటలకు (పీడీటీ) ముగుస్తుంది. ఇండియన్ స్టాండర్డ్ టైం (ఐఎస్టీ) ప్రకారం భారత్ లో 8వ తేదీ రాత్రి 9:12 గంటలకు మొదలై అర్ధరాత్రి దాటాక 02:22 గంటలకు ముగుస్తుంది. కానీ భారత్ సహా ఆసియా ఖండంలో మాత్రం నేరుగా కంటికి కనిపించదు. నాసాతో పాటు టెక్సాస్ లోని మెక్ డొనాల్డ్ అబ్జర్వేటరీ సూర్యగ్రహణాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేయనుంది.




### గ్రహణం... అపోహలు!

గ్రహణ సమయంలో నెగెటివ్ వైబ్రేషన్స్ ఉంటాయని.. అప్పుడు ఆహారం తింటే కల్తీ అవుతుందని పబ్లిక్ నమ్ముతున్నారు. కానీ గ్రహణ సమయంలో కొంత ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదని స్టడీస్ చెబుతున్నాయి. చాలా మంది గ్రహణం విడిచాక మిగిలిన ఆహారాన్ని పడేస్తారు. నాసా చెప్పే దాని ప్రకారం... గ్రహణం వేళ ఏర్పడే రేడియేషన్ ఆహారంపై ప్రభావం చూపుతుంది. ఇంట్లోని ఉప్పు, పప్పులపైనా, పంట పొలాలపై కూడా ఈ ప్రభావం ఉంటుందట.

## మాదాపూర్ పీఎస్‌లో ఏసీబీ రైడ్స్.. అడ్డంగా బుక్కైన ఎస్సై ..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, ఏప్రిల్ 6:** మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రంజిత్ కుమార్ రూ. 20వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మణ్ నాయక్ ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నాడు. తన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని లక్ష్మణ్ నాయక్‌పై సుధ అనే మహిళ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయంలో మాదాపూర్ ఎస్ఐ రంజిత్ కుమార్ తనకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్‌కు రావాలని పిలిపించారు. ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తనకు 41సి నోటీసులు ఇచ్చి కేసు విషయంలో తమకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్ఐ రంజిత్ కుమార్ డిమాండ్ చేశాడన్నారు. లక్ష రూపాయలు కాకుండా రూ.20 వేలు మాత్రమే ఇవ్వగలనని ఎసిబి అధికారులకు ఆశ్రయించినట్లు బాధితుడు తెలిపాడు. అనంతరం ఎసిబి డిఎస్పీ అనంద్ కుమార్



మాట్లాడుతూ.. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో తనపై కేసు నమోదు అయ్యిందని.. డబ్బులు ఇవ్వాలని ఎస్ఐ రంజిత్ కుమార్ డిమాండ్ చేస్తున్నాడన్న ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో లక్ష్మణ్ నాయక్ రంజిత్ కుమార్‌కు రూ. 20 వేలు డబ్బులు ఇస్తున్న సమయంలో రేడ్ హ్యాండ్‌గా పట్టుకున్నామన్నారు ఏసీబీ డీఎస్పీ. డబ్బులు తిసుకోనే విషయంలో ఎస్ఐ రంజిత్ కుమార్‌తో పాటు రైటర్ విక్రమ్ కు కూడా సంబంధం ఉందన్నారు.

## కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారు: మంత్రి జూపల్లి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 6:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటు విమర్శలు చేశారు. శనివారం ఆయన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్నిరూ. 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. ప్రాంతీయుడు తన ప్రాంతానికి అన్యాయం చేస్తే అదే ప్రాంతంలోనే పాతి పెట్టాలనే సామెత ప్రకారం కేసీఆర్‌ను పాతి పెట్టాలన్నారు. తన పదేళ్ల పాలనలో ఎప్పుడైనా కేసీఆర్ పంట నష్టం ఇచ్చారా అని మంత్రి మండిపడ్డారు. ఫామ్ హౌస్‌లో ఉండి ప్రభుత్వాన్ని నడిపిన కేసీఆర్.. ఇప్పుడు నాలుగు



నెలల కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. కేసీఆర్‌కు దమ్ముంటే మేడిగడ్డ కాదు.. పాలమూరుకు పోదామన్నారు. మిషన్ భగీరథలో వేల కోట్ల స్కాం జరిగిందని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పన్నెండు సార్లు ఢిల్లీకి వెళ్లొచ్చినా.. సోనియా, ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కానీ, కేసీఆర్ హైదరాబాద్‌లో ఉన్నా మంత్రులను కలవలేదని జూపల్లి ఫైర్ అయ్యారు. గులాబీ బాస్ తలకిందులుగా తపస్సు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవలేరని ఎద్దేవా చేశారు. ఆయన వ్యవహారాలన్ని తాము పక్కన ఉండి చూశామని, ఇకపై రాష్ట్ర ప్రజలు ఆయనను నమ్మరని మంత్రి జూపల్లి చెప్పుకొచ్చారు.

## బీఆర్ఎస్ పేరును మళ్లీ మార్చే ఆలోచన చేస్తున్నారు

### ఎర్రబెల్లి దయాకర రావు కీలక వ్యాఖ్య


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఏప్రిల్ 6:** బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన చేస్తున్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఈ కేసులో తనను ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అక్రమ కేసులు పెట్టి తనను జైలుకు పంపించినా వెళ్తాను గానీ తాను మాత్రం పార్టీ మారే ప్రసక్తి లేదన్నారు. గతంలో తాను రైతుల కోసం



పోలీసులతో లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగుతుంటే కేసులు పెట్టి భయపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## నోటితో పొగిడి, నొసటితో వెక్కిరించినట్టుగా ఉంది సీఎం జగన్ యవ్వారం: నారా లోకేశ్

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఏప్రిల్ 6:** ఏపీ నంద్యాల జిల్లా నందికొట్కూరులో ఓ ముస్లిం మహిళ పట్ల వైసీపీ నేత ఒకరు అసభ్యంగా ప్రవర్తించినట్టు మీడియాలో వచ్చిన కథనంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఘాటుగా స్పందించారు. నా... నా... అంటూనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై వరుస దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నోటితో పొగిడి, నొసటితో వెక్కిరించినట్టుగా ఉంది సీఎం జగన్ గారి యవ్వారం అంటూ లోకేశ్ విమర్శించారు."నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ జగన్ బహిరంగ సభల్లో ప్రేమ కురిపిస్తుంటే... క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ మూకలు ప్రతి



రోజూ ఆయా వర్గాలపై దాడులకు తెగబడుతూ, అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయి. పెండ్లిమర్రులో జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి అనుచరులు శ్రీనివాసులు అనే బీసీ యువకుడ్ని హత్య చేసి 24 గంటలు కూడా గడవకముందే... తాజాగా నందికొట్కూరు పట్టణంలో బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి అనుచరుడు శ్రీనివాసరెడ్డి నమాజ్ కు వెళ్లివస్తున్న ముస్లిం మహిళను బురఖా తొలగించి తీవ్రంగా అవమానించాడు. అదేమని ప్రశ్నించిన ఆమె భర్త, కుమారుడిపై శ్రీనివాసరెడ్డి చెప్పుతో దాడికి తెగబడ్డాడు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# ముస్లిం లీగ్ ఐడియాలజీ తరహాలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో: ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఏప్రిల్ 6:** నేటి భారత్‌కు కావాల్సిన ఆశలు, ఆశయాలకు దూరంగా ప్రతిపక్ష పార్టీ ఉందని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ భావజాలాన్ని పోలి ఉన్నదని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ తొలిసారి కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై స్పందించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో స్వాతంత్రోద్యమం నాటి ముస్లిం లీగ్ ఆనవాళ్లు ఉన్నాయని, కొంత భాగం లెఫ్టిస్ట్ భావజాలం నిండి ఉన్నట్లు ప్రధాని ఆరోపించారు. యూపీలోని షహరాన్‌పుర్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీ కథ కొన్ని దశాబ్దాల క్రితమే ముగిసిందని ప్రజలు అనుకుంటున్నారని మోదీ తెలిపారు. ఆశలు, ఆశయాలు లేని కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోతో దేశాన్ని ముందుకు నడిపించలేదన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వద్ద ప్రణాళికలు లేవని, దేశ ప్రగతి పట్ల విజన్ కూడా లేదని మోదీ అన్నారు.






# శివ సినిమాను తలపించే ఘటన..

## కత్తులు, బీరు సీసాలతో నిండు గర్భిణీ పై దాడి..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్ , ఏప్రిల్ 6:** ఏపీ నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఆర్ఎంపీ బాలు గ్యాంగ్ రోజురోజుకు రెచ్చిపోతున్నారు. తనకు అడ్డు వచ్చిన వారిపై దాడులు చేస్తూ పోలీస్ రికార్డుల్లోకి ఎక్కేస్తున్నాడు. గతంలో ఆర్ఎంపీ బాలుపై నాలుగు కేసులు నమోదయ్యాయి. తనకు వ్యతిరేకంగా వాదిస్తున్న న్యాయవాదిపై రక్తం వచ్చేలా దాడి చేసిన సంఘటన మరువక ముందుకే.. శుక్రవారం రాత్రి మరో ఘటన వెలుగులోకి వచ్చింది. మంజీరాబాదులో తాగిన మైకంలో బారులోని వస్తువులను ధ్వంసం చేస్తుండగా అక్కడ ఉన్న సిబ్బంది ప్రభాకర్ అడ్డుకున్నారు. ఆగ్రహంతో సిబ్బందిపై దాడి చేశాడు బాలు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాలును పోలీస్ స్టేషన్?కు తరలించారు. బార్‌లోని అద్దాలు ధ్వంసం చేసే సమయంలో ఆర్ఎంపీ బాలు చేతికి గాయం కావడంతో ఆస్పత్రికి తరలించి ఇంటికి పంపించేశారు. ఉదయం 7 గంటల సమయంలో బాలు తన అనుచరులతో ప్రభాకర్ తమ్ముని ఇంటిపైకి కత్తులు, ఇనప రాడ్లు, బీరు సీసాలతో వెళ్లి విజయ్‌పై దాడి



చేస్తుండగా భార్య అడ్డుపడింది. 8 నెలల గర్భిణీస్త్రీ అని కూడా చూడకుండా విచక్షణ రహితంగా తీవ్ర రక్త గాయాలు అయ్యేలా దాడి చేయడంతో స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ ప్రాంతానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గర్భిణీ స్త్రీకి తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాలు గ్యాంగ్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఆర్ఎంపీ బాలు అతని గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. బాలు అతని గ్యాంగ్‌పై చర్యలు తీసుకొని పట్టణంలో శాంతిభద్రతలు నెలకొల్పాలని ప్రజలు కోరుతున్నారు.

# మ్యారేజ్‌లో కొత్త ట్రెండ్.. ఈ కలెక్షన్స్ వైపు మొగ్గు చూపుతున్న యువత..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** ప్రతి ఒక్కరికి వివాహం అనేది లైఫ్‌లో ఒక మంచి మెమొరబుల్ మూమెంట్. అందులో ఎంగేజిమెంట్ ఆరంభం. ఒక్కప్పుడు తాంబులాలు ఇచ్చి పుచ్చుకుంటే చాలు అనుకునే వారు. కానీ ఇప్పటి జనరేషన్ వాళ్లు అందరిలో స్పెషల్‌గా ఉండాలని అనుకుంటారు. వీళ్లకి అనుకూలంగా ఎంగేజిమెంట్ స్పెషల్ రింగ్స్ జ్యువలరీ షాప్స్‌లో సందడి చేస్తున్నాయి. మొన్నటి వరకు గోల్డ్‌పైన ఇంట్రెస్ చూపించిన సిటిజన్స్.. ఇప్పుడు ధర ఎక్కువ అయినా పర్వాలేదు లైఫ్‌లో ఒక్కసారి జరిగే వేడుకలో తమ జీవిత భాగ్యస్వామికి ఇచ్చే గిఫ్ట్ ఎప్పటికి గుర్తు ఉండాలని డైమండ్ అండ్ ప్లాటినం రింగ్స్ ఎక్స్చేంజి చేసుకుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కొత్త మోడల్స్ రావడంతో డిఫరెంట్ రింగ్స్‌ను సెలెక్ట్ చేస్తున్నారు.



ఇప్పుడు అమ్మాయిలతో పాటు అబ్బాయిలకు కూడా మంచి కలెక్షన్ వస్తున్నాయి. కపుల్ రింగ్స్ చాలా బాగున్నాయి అంటున్నారు పబ్లిక్. ఎక్కువగా కార్పోరేట్ ఉద్యోగాలు చేసే వారు కపుల్ అండ్ బ్యాండ్ రింగ్స్‌ను ఎంచుకుంటున్నారు. చాలా మంది 15 రోజుల నుండే కస్టమైజ్ చేస్తున్నారని అంటున్నారు సేల్స్ పర్సన్. వీటితో పాటు స్పెషల్‌గా సర్ప్రైజ్ కోసం కొని స్పెషల్ రింగ్స్ అండ్ బ్రేస్లెట్స్‌ను కూడా ప్రీ ఆర్డర్ చేపిస్తున్నామని అంటున్నారు. ఇప్పుడు మ్యారేజ్ సీజన్ కావడంతో మంచి డిజైన్స్?ను అందుబాటులో పెట్టామని అంటున్నారు సేల్స్ మేనేజర్. ఇప్పుడు ఓవల్ కట్, రోజ్ గోల్డ్, ఈస్ట్-వెస్ట్ సెట్టింగ్, స్ప్లిట్ షాంక్, స్టాక్డ్, క్లిస్టర్ , కలర్ జేమ్స్ వంటి రకాలు మంచి లుక్‌తో వచ్చాయి. ట్రెండ్స్ కలెక్షన్‌తో పాటు డైమండ్‌లో కూడా సాంప్రదాయపు వాంకి డిజైన్స్ స్టోర్‌లో పెడుతున్నారు. అందరికి అందుబాటులో ఉండాలని డైమండ్‌లో కూడా మంచి లైట్ వెయిట్ రింగ్స్, అండ్ నెక్ సెట్స్‌ను సేల్‌కి పెట్టారు. వెరైటీ రింగ్స్‌తో ఈ సారి పెళ్లిళ్ల సీజన్‌కు మంచి రింగ్స్ అందరిని అట్రాక్ట్ చేస్తున్నాయి.

# ఇషా అంబానీ ఇంటిని కొన్న హాలీవుడ్ నటి..

## ఆమె ఆస్తులెంతో తెలుసా ?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** భారత అపరకుబేరుడు ముఖేశ్ అంబానీ, ఆయన భార్య నీతా అంబానీ ఇండియాలోనే అత్యంత ఖరీదైన ఇల్లు 'యాంటిలియా'లో నివసిస్తారు. ఎన్నో ప్రత్యేకతలతో కూడిన ఈ భవనం ఖరీదు రూ. 15,000 కోట్లకు పైనే ఉంటుంది. అయితే, ఈ దంపతుల మాదిరిగానే వారి పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు కూడా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది రూపాయలు విలువ చేసే విలాసవంతమైన ఆస్తులను కలిగి ఉన్నారు. ఇటీవల ముఖేశ్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ, ఆమె భర్త ఆనంద్ పిరమల్ లాస్ ఏంజిల్స్‌లోని తమ విలాసవంతమైన భవనాలలో ఒకదానిని హాలీవుడ్ నటి జెన్నిఫర్ లోపెజ్, ఆమె భర్త బెన్ అఫ్లెక్‌లకు విక్రయించారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం ఇషా అంబానీ ఈ జంటకు రూ. 494 కోట్ల భారీ మొత్తానికి ఇంటిని అమ్మినట్లు తెలుస్తోంది. కాగా, ఇషా గర్భవతిగా ఉన్న సమయంలో లాస్



ఏంజెల్స్‌లోని ఈ ఇంట్లో ఎక్కువ సమయం గడిపినట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ ఇల్లు ఐదేళ్ల పాటు మార్కెట్‌లో అమ్మకానికి ఉంది. కాగా ఇటీవల జెన్నిఫర్ లోపెజ్ దంపతులు దీన్ని కొనుగోలు చేశారు. సువిశాలమైన ఈ భవనం బెవర్లీ హిల్స్ ప్రాంతంలో 5.2 ఎకరాల్లో విస్తరించి ఉంటుంది. ఇందులో 155 అడుగుల ఇన్ఫినిటీ పూల్, ఇండోర్ పికిల్‌బాల్ కోర్ట్, సెలూన్, జిమ్, స్పాలు తదితర విలాసవంతమైన సౌకర్యాలు ఉన్నాయి. ఈ భవనంలో 12 బెడ్‌రూమ్‌లు, 24 బాత్‌రూమ్‌లు, అవుట్‌డోర్ ఎంటర్‌టైన్‌మెంట్ పెవిలియన్, కిచెన్, లష్ లాన్‌లు ఉంటాయి.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర: సోనియాగాంధీ


**ఇయ్యాల్టి న్యూస్, జైపూర్, ఏప్రిల్ 6:** దేశ ప్రజాస్వామ్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాశనం చేశారని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ ఆరోపించారు. ప్రతిపక్ష నేతలు బీజేపీ లో చేరేలా ఒత్తిడి తీసుకొచ్చేందుకు రకరకాల వ్యూహాలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో నిర్వహించిన ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. గత పదేళ్లలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అసమానతలను పెంచి పోషించే విషయంలో ఏ అవకాశాన్ని విడిచిపెట్టలేదంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. రాజ్యాంగాన్ని మార్చే



కుట్ర జరుగుతోంది. తనను తాను గొప్పగా భావించుకుంటున్న మోదీ.. దేశ గౌరవాన్ని మంటగలుపుతున్నారు. నియంతృత్వ పాలనకు సరైన జవాబు చెప్పాల్సిందే" అని సోనియాగాంధీ వ్యాఖ్యానించారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రధాని మోదీ ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. చైనా దురాక్రమణలపై స్పందించడం లేదని విమర్శించారు. రైతులకు ఏం చేశారో చెప్పాల్సినచోట ఆర్టికల్ 370 గురించి ప్రస్తావించారని.. రాజస్థాన్‌లోని చురూలో ప్రధాని ప్రసంగాన్ని ఉటంకిస్తూ ఎద్దేవా చేశారు.

# లక్నో-ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఫైటర్ విమానం విన్యాసాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** భారతీయ వైమానిక దళానికి చెందిన ఫైటర్ జెట్ విమానం.. శనివారం లక్నో-ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రత్యేకంగా ల్యాండింగ్ విన్యాసం నిర్వహించింది. ఎయిర్‌స్ట్రిప్ ఆపరేషనల్ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ఈ విన్యాసం చేపట్టారు. ఐఏఎఫ్ విమానం నిర్వహించిన విన్యాసానికి చెందిన వీడియోను రిలీజ్ చేశారు.



## ఎంత పని చేసినవే ముసల్దానా.....

# మరణిస్తూ రూ. 45 కోట్ల ఆస్తులు పనిమనిషికి రాసిన 80 ఏళ్ల బామ్మ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** మానవ సంబంధాలన్నీ ఆర్థిక బంధాలే.. కన్నతల్లికే తిండి పెట్టని పిల్లలు.. అన్న దమ్ములు, అక్క చెల్లెల్ల బంధాన్ని ఆస్తి, డబ్బులు, నగలు విడదీస్తున్నాయి. ఇలాంటి ఘటనలు రోజుకీ అనేకం చూస్తూనే ఉన్నాం.. అయితే తాజాగా 80 ఏళ్ల వృద్ధురాలు తన 45 కోట్ల విలువైన ఆస్తి మొత్తాన్ని తన కేర్‌టేకర్ పేరిట రాసిచ్చింది. ఈ ఘటన ఇటలీలో చోటుచేసుకుంది. వృద్ధురాలిని చూసుకుంటున్న వ్యక్తి పేరు మీద ఆస్థి రాసి ఇవ్వడంతో ఆమె బంధువులు షాక్‌కు గురయ్యారు. ఆడిట్ సెంట్రల్ వెబ్‌సైట్ నివేదిక ప్రకారం మహిళకు ఎటువంటి వారసులు లేరు.. కనుక ఆమె మొత్తం5.4 మిలియన్ల అంటే మన దేశ కరెన్సీలో దాదాపు రూ. 45 కోట్ల ఆస్తిని అల్బేనియా నివాసి అయిన ఆమె కేర్‌టేకర్ పేరు మీద వ్రాసేసింది. నివేదికల ప్రకారం మరియా అనే మహిళ, ఇటలీలోని ట్రెంటో ప్రావిన్స్‌లోని మరియా మల్ఫాట్టి అనే పట్టణానికి చెందిన రోవెరెటోలో చాలా ధనవంతుల కుటుంబంలోని సభ్యురాలు. ఆ వృద్ధురాలు అనేక అపార్ట్‌మెంట్‌లు, సిటీ సెంటర్‌లో ఒక చారిత్రాత్మక



భవనం. లక్షలాది బ్యాంకు ఖాతాలతో సహా అనేక విలువైన ఆస్తులను కలిగి ఉన్నాడు. భర్త, పిల్లలు లేని ఆ మహిళ తన బాగోగులు చూసేందుకు ఓ కేర్‌టేకర్‌ను పెట్టుకుంది. అయితే గత నవంబర్‌లో ఆమె 80 ఏళ్ల వయసులో మరణించింది.

ఆ వృద్ధ మహిళ అవివాహితురాలు కనుక ఆమె ఆస్తికి కడుపున పుట్టిన పిల్లలు లేరు. దీంతో ఆస్తికి వారసులు లేరు. అయితే ఆమెకు బంధువులున్నారు. చాలా మంది మేనల్లుళ్ళు ఉన్నారు. దీంతో ఆ వృద్ధురాలి ఆస్తిని తన మేనల్లుళ్లు, కోడళ్ల పేర్ల మీద రాసేస్తుందని అందరూ భావించారు. అయితే వృద్ధ మహిళ తన ఆస్తి మొత్తం కేర్ టేకర్ కు రాసి ఇవ్వడంతో బంధువులనులిచివేసింది.

# మోదీ పర్యటనతో లక్షద్వీప్‌కు పర్యాటకులు పెరిగారు :

## టూరిజం అధికారి ఇంతియాజ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ పర్యాటకానికి కొత్త రెక్కలొచ్చాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన తర్వాత ఈ ప్రాంతానికి వచ్చేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం లక్షద్వీప్ దీవులను సందర్శించే వారి సంఖ్య గతంలో కంటే భారీగా పెరిగినట్లు అక్కడి పర్యాటక శాఖ అధికారులు తాజాగా వెల్లడించారు. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలో ప్రభావవంతమైన నాయకుడు. డిసెంబర్ 2023లో లక్షద్వీప్ దీవులను మోదీ సందర్శించారు. ఆయన పర్యటనతో లక్షద్వీప్‌కు పర్యాటకుల సంఖ్య పెరిగింది. అంతర్జాతీయ, విదేశీ పర్యాటకులు ఈ ద్వీపాన్ని సందర్శించడానికి ప్యాకేజీల కోసం మమ్మల్ని సంప్రదిస్తున్నారు. ప్యాకేజీల గురించి మరింత తెలుసుకునేందుకు ప్రజలు చాలా ఆసక్తి చూపుతున్నారు. ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున సెర్చ్ చేస్తున్నారు' అని అక్కడి పర్యాటకశాఖ అధికారి ఇంతియాస్ మహ్మద్ తెలిపారు. మరోవైపు లక్షద్వీప్‌లో వివిధ పర్యాటక కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్కూబా డైవింగ్, వాటర్ స్పోర్ట్స్ లక్షద్వీప్ టూరిజంలో ప్రధాన ఆదాయాన్ని అందించే విభాగాలని ఇంతియాజ్ వెల్లడించారు. భవిష్యత్తులో లక్షద్వీప్ మరిన్ని క్రూయిజ్ షిప్ కంపెనీలను



ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎయిర్ కనెక్టివిటీని క్రమబద్ధీకరించడం వల్ల పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాజ్యసభ సభ్యుడిగా జేపీ నడ్డా ప్రమాణం

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఏప్రిల్ 6:** భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా పెద్దల సభకు నామినేట్ అయిన విషయం తెలిసిందే. గుజరాత్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా రాజ్యసభ సభ్యుడిగా శనివారం ప్రమాణం చేశారు. నడ్డాతో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ ప్రమాణం చేయించారు. కాగా, గతంలో నడ్డా హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే. ఆయన పదవీ కాలం ఈ నెల (ఏప్రిల్)తో ముగిసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పదవీకాలం ముగిసిన 57 మంది రాజ్యసభ సభ్యుల్లో ఆయన ఒకరు. దీంతో నెల ముందే ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఆయన్ని బీజేపీ ప్రభుత్వం గుజరాత్ నుంచి రాజ్యసభకు నామినేట్




చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# భారత ఎన్నికల్లో జోక్యానికి చైనా యత్నాలు.

## మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఏప్రిల్ 6:** భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం




చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# నెపోటిజం చంపేద్దాం.. అవార్డ్స్ అన్నీ ఫేక్.. 'యువర్ ఫిల్మ్' అంటూ ఆర్జీవీ కొత్త కాన్సెప్ట్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6:** దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన సంచలన నిర్ణయాలతో ఎప్పుడూ ఆడియన్స్ ని ఆశ్చర్యపరుస్తూ వస్తుంటారు. తాజాగా ఈ సంచలనాల దర్శకుడు నెపోటిజం గురించి, అవార్డుల గురించి 'యువర్ ఫిలిం' అంటూ ఆసక్తికర పోస్టులు వేశారు. ఒక సినిమాని హిట్ చేయాలన్నా, ఫ్లాప్ చేయాలన్నా.. ఆడియన్స్ చేతిలోనే ఉంటుంది. అలాంటిది ఆ ప్రేక్షకులు ఒక సినిమా చేయలేరా..? అంటూ ప్రశ్నిస్తున్నారు.ఒకవేళ అలా సినిమా తీసే టాలెంట్ ఉన్న ఆడియన్స్ ఉంటే.. వారికీ సపోర్ట్ చేయడానికి తాను సిద్ధం అంటున్నారు. అలాగే ఫేక్ అవార్డులను, ఇండస్ట్రీలో కనిపించే నెపోటిజంని కూడా చంపేద్దాం అంటూ పిలుపునిస్తున్నారు. స్టార్స్ వారసులు కాకుండా ఒక సాధారణ వ్యక్తి స్టార్ అయ్యేలా చేద్దాం అంటున్నారు. సినిమా గురించి నేర్చుకోవడం కోసం ఫిలిం ఇన్స్టిట్యూషన్ కి వెళ్లాల్సిన అవసరం లేదు. అవి మీ టైం అండ్ మనీని వేస్ట్ చేస్తాయి. అందుకనే వాటిని కూడా నిర్మూలిద్దాం అని చెబుతున్నారు. అసలైన సినిమా మేకింగ్ అంటే ఏంటో పని చేస్తూ నేర్చుకుందాం అని ఆర్జీవీ డెన్ కి ఆహ్వానిస్తున్నారు.



## చూసి ముర్వాలే



# పొట్టి బట్టల్లో దీపికా పిల్లి షో.. ఈ ఫొటోలు చూశారంటే మాత్రం!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6:దీపికా పిల్లి బుల్లితెరపై కొంత కాలంగా పెద్దగా కనిపించడం లేదు. కానీ, సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా దీపికా పిల్లి కొన్ని ఫొటోలను వదిలింది.

# సగం బట్టల్లో రచ్చ లేపిన జగతి మేడం.. ఆ ఏజ్‌లో ఇవేం ఫొటోషూట్లు అంటూ...



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6: సీరియల్ నటి జ్యోతి రాయ్ ఈ మధ్య కాలంలో డోస్ పెంచేసి మరీ బోల్డు షో చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె కొన్ని హాట్ ఫొటోలను షేర్ చేసింది.



# ఆర్ సీ 16... రామ్ చరణ్ కు తాతయ్యగా అమితాబ్ం

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6:** ఏం చెప్తున్నాడో.. ఏం చెప్పి ఒప్పిస్తున్నాడో తెలియదు కానీ బుచ్చిబాబు పేరు ఇండియన్ వైడ్‌గా మార్మోగిపోతుందిప్పుడు. ఇంకా షూటింగ్ కూడా మొదలు కాకముందే ఆర్ సీ 16ను నేషనల్ వైడ్ ట్రెండ్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఈ చిత్ర కాస్ట్ అండ్ క్ర్యూ చూస్తుంటే బుచ్చిబాబు కాస్తా బాహుబలి ఇంటర్వెల్ సీన్‌లో ప్రభాస్‌లా కనిపిస్తున్నారు. అసలింతకీ అంతగా ఈయనేం చేస్తున్నారో తెలుసా..?ఒక్క సినిమా.. ఒకే ఒక్క సినిమా అనుభవంతో అద్భుతాలు చేస్తున్నారు బుచ్చిబాబు. రేపు ఆర్ సీ 16 ఎలా ఉండబోతుందో అనే విషయం పక్కనబెడితే.. ముందు ఈ ప్రాజెక్ట్‌ను బుచ్చిబాబు సెట్ చేస్తున్న విధానానికే అందరి బుర్ర గిర్రున తిరుగుతుంది. చాలా మంది దర్శకులు కలలో కూడా ఊహించని కాంబినేషన్స్ ఆర్ సీ 16కి కలిపేస్తున్నారు బుచ్చిబాబు.రామ్ చరణ్‌తో బుచ్చిబాబు ప్రాజెక్ట్ ఓకే అయినపుడే దీనిపై చర్చ మొదలైంది. అంతలోనే ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అంటూ మరో బాంబ్ పేల్చారు బుచ్చి. ఆ షాక్ నుంచి బయటికి రాకముందే శివరాజ్ కుమార్, జాన్వీ కపూర్, విజయ్ సేతుపతి అంటూ ఆర్ సీ 16 క్యాస్టింగ్ గుట్టు విప్పి మరో షాక్ ఇచ్చారు. ఇప్పుడేమో ఏకంగా అమితాబ్ బచ్చన్‌నే లైన్‌లోకి తీసుకొస్తున్నారీ దర్శకుడు ఆర్ సీ 16లో తాత పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ను ఒప్పించే పనిలో పడ్డారు బుచ్చిబాబు. బడ్జెట్ విషయంలో ఫ్రీడమ్ ఇవ్వడంతో.. కాస్టింగ్ విషయంలో నో కాంప్రమైజ్ అంటున్నారు ఈ దర్శకుడు. సైరా తర్వాత కల్కిలో భాగం అయ్యారు అమితాబ్. ఇప్పుడు చరణ్ సినిమాలో తాత పాత్రలో బిగ్ బి నటించే సూచనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆర్ సీ 16లో కేవలం కాస్ట్ అండ్ క్ర్యూకే భారీగా ఖర్చు పెడుతున్నారు. రామ్ చరణ్ 100 కోట్లకు పైగానే రెమ్యునరేషన్ అందుకుంటుంటే.. బుచ్చిబాబు, జాన్వీ కపూర్, రెహమాన్ కూడా భారీగానే తీసుకుంటున్నారు. జూన్ నుంచి ఈ చిత్రం సెట్స్‌పైకి రానుంది. సమ్మర్ 2025లో ఆర్ సీ 16 విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీనికి పెద్ది అనే టైటిల్ ప్రచారంలో ఉంది.




# తండ్రి కాబోతున్న రాకింగ్ రాకేష్!

## గ్రాండ్‌గా జోర్దార్ సుజాత సీమంతం! ఫొటోస్ వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6:** జబర్దస్త్ కామెడీ షోతో మంచి గుర్తింపు తెచ్చుకున్న వారిలో రాకింగ్ రాకేష్- జోర్దార్ సుజాత జోడీ ఒకటి. ఈ వేదికపై ఒకరికొకరు పంచులు, సైటెర్లు వేసి బుల్లితెర ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన ఈ జంట నిజ జీవితంలోనూ కపుల్ గా మారారు. ఇదే జబర్దస్త్ వేదికపైనే రాకేష్- సుజాత తమ ప్రేమను అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత ఇరు కుటుంబ పెద్దల అంగీకారంతో గత ఏడాది పెళ్లిపీటలెక్కారీ లవ్ బర్డ్స్. పెళ్లయ్యాక జబర్దస్త్ స్కిట్ల ద్వారా ఆడియెన్స్ ను అలరిస్తున్నారీ బ్యూటిఫుల్ కపుల్. ఇదిలా ఉంటే జోర్దార్ ఈ మధ్యన సుజాత సోషల్ మీడియాలో ఏ పోస్ట్ షేర్ చేసినా 'మీరు ప్రెగ్నెంటా'? అని కామెంట్లు కనిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై సుజాత వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. కానీ తాజాగా సుజాత సీమంతం జరి?గిందంటూ ఒక ఫోటో సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతోంది. ఇందులో సుజాత.. పర్పుల్ కలర్ చీరలో నగలు ధరించి ఎంతో అందంగా ముస్తాబైంది. ఈ ఫొటోను మరో జబర్దస్త్ కమెడియన్ గెటప్ శీను సతీమణి ఇన్ స్టా గ్రామ్ స్టోరీలో షేర్ చేసింది. ' హ్యాపీ ఫర్ యూ.. కంగ్రాచ్యులేషన్స్' దీనికి క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం జోర్దార్ సుజాత సీమంతం ఫొటో నెట్టింట తెగ వైరలవుతోంది. అభిమానులు, నెటిజన్లు రాకింగ్ రాకేష్ దంపతులకు శుభాకాంక్షలు, అ బి, న ం ద న ల ు తెలుపుతున్నారు. అయితే ఈ విషయంపై అటు రాకేష్ కానీ, సుజాత కానీ ఇప్పటివరకు స్పందించలేదు. ఇదిలా ఉంటే ఓవైపు జబర్దస్త్ తో బుల్లితెర ప్రేక్షకులను నవ్విస్తూనే.. మరోవైపు సినిమాలు, సిరీస్ లతో అలరిస్తోంది. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో నటించిన సేవ్ ది టైగర్స్ సీజన్ కు ఓటీటీలో మంచి రెస్పాన్స్ వచ్చింది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోన్న ఈ సిరీస్ కు రికార్డు స్థాయిలో వ్యూస్ వచ్చాయి.





# పరికిణిలో.... అశ్విని శ్రీ పడుచు పరువాలు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6: బిగ్‌బాస్ బ్యూటీ అశ్విని శ్రీ తన కొత్త సినిమా ఓపెనింగ్ ఈవెంట్ లో అందంగా కనిపించి అందర్నీ ఆకట్టుకున్నారు. పరికిణిలో పడుచు పరువాలు ఒలికిస్తూ ఫిదా చేసింది.

## కెమెరాలు ఉన్నాయని..

# ఎక్కడెక్కడో ఫోకస్ చేస్తున్నారు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఏప్రిల్ 6:** కెమెరాలు ఉన్నాయి కదాని హీరోయిన్ల పై ఎక్కడెక్కడో ఫోకస్ పెట్టి ఫోటోలు తీయడం ఏంటని సీరియస్ అయ్యారు హీరోయిన్ అయేషా ఖాన్. కొందరు కెమెరామెన్స్ తీరు దారుణంగా ఉందన్నారు. కారులోంచి బయటికి దిగి బట్టలు సర్దుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోతుందంటూ అసహం వ్యక్తం చేశారు. హీరోయిన్ వెనక్కు తిరిగి నడవాలంటేనే భయం పడేలా చేశారన్నారు. పాపరాట్జీ తీరును విర్శిస్తూ.. తన ఇన్‌స్టాలో సీరియస్ పోస్ట్ పెట్టారు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838